జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 03 ఫిబ్రవరి 2026 పేజీలు : 14






2 లో..

## రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించాలి

# సీఎం పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయండి

## - జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



మిర్యాలగూడ,ఫిబ్రవరి 02,( ప్రజాజ్యోతి ): ఈనెల 4 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మిర్యాలగూడ (రూరల్) పర్యటన సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి ఆయన మిర్యాలగూడ సమీపం లోని గూడూరు వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొననున్న బహిరంగ సభ, హెలిపాడ్,తదితర ఏర్పాట్లను పరిశీలించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని,బహిరంగ సభ వేదిక ,బహిరంగ సభకు హాజరయ్యే ప్రజలకు కుర్చీలు, తాగునీరు ,బ్యారికేడింగ్,అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకాలు, తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. బహిరంగ సభకు వచ్చే అప్రోచ్ రోడ్లు, ...మిగతా 2లో

2 లో..



## సి ఎం సభాస్థలిని పరిశీలించిన జిల్లా ఎస్పీ సబ్ కలెక్టర్

ఈనెల 4న మిర్యాలగూడ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేస్తున్న సభాస్థలిని సోమవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లు పరిశీలించారు.


2 లో..

## బుద్ధుని శాంతిమార్గంలో ప్రపంచ 3వ దమ్మ పాదయాత్ర




## కొలను పాకలో ప్లాస్టిక్ గుడ్డు కలకలం

ఆలేరు ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాకలో ప్లాస్టిక్ గుడ్డు వ్యవహారం వెల్లుగులోకి రావడం కలకలం రేపింది. స్థానికులు తెలిపే వివరాల ప్రకారం అనురెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఓ దుకాణంలో నాలుగు కోడిగుడ్లను కొనుగోలు చేసి ఇంటికి వెళ్లి గుడ్లను ఉడకపెట్టగా అందులో ఒకటి సరిగా ఉడకపోవడంతో ప్లాస్టిక్ గుడ్డుగా నిర్ధారణ చేయడంతో దాంతో ఒక్కసారిగా బాధితుడు కుంగుతున్నాడు. ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇలాంటి సందర్భాలు పునరుద్ధం కాకుండా చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

## ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ హనుమంతరావు

ఆలేరు జనవరి 2 ( ప్రజా జ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియను జిల్లా కలెక్టర్ హనుమంతరావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు తగు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, అనురాధ ,హేమంత్ కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు వెంకటేష్ ,తిరుపతిరెడ్డి ఉమాశంకర్ ,సత్తిరెడ్డి, ఉదయ్ కుమార్ మున్సిపల్ మేనేజర్ జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించాలి

## కోదాడలో షటిల్ కోర్టు ప్రారంభం రాష్ట్ర స్థాయి పోటీలే లక్ష్యం



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి):**

మార్చి నెలలో ఖమ్మంలో జరిగే విశ్రాంత ఉద్యోగుల రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో రాణించి ప్రథమ స్థానంలో నిలవాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం పక్కన ఖాళీగా ఉన్న స్థలంలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు సన్నద్ధమయ్యేలా ఏర్పాటుచేసిన షటిల్, టెన్నికాయిట్ కోర్టులను రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు. షటిల్, టెన్నీకాయిట్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఈ కోర్టును సద్వినియోగం చేసుకొని రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు,రఘు వరప్రసాద్, వీరబాబు, జానయ్య, భ్రమరాంబ, యజ్దాని, బిక్షం, భూపాలరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, బాలేమియా, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయండి

## – జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)

హెలిప్యాడ్,బ్యారికేడింగ్, భద్రత తదితర అంశాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా వివిధ శాఖలకు కేటాయించిన విధులను తూ.చా తప్పకుండా పాటించాలని అధికారులు,సిబ్బంది ని



ఆదేశించారు.ఆయన వెంటమిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్,మిర్యాలగూడ డి ఎస్ పి రాజశేఖర్, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి ,డిపివో శంకర్ నాయక్,స్థానికమున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, మిర్యాలగూడ తహసీల్దార్ పి. శ్రీనివాస్, ఇతర అధికారులు, ఉన్నారు.



# సి ఎం సభాస్థలిని పరిశీలించిన జిల్లా ఎస్పీ, సబ్ కలెక్టర్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 02,( ప్రజాజ్యోతి ):**

ఈనెల 4న మిర్యాలగూడ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేస్తున్న సభాస్థలిని సోమవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లు పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 4వ తారీఖున సీఎం రేవంత్ రెడ్డి



మిర్యాలగూడ రానున్నారు. మున్సిపల్ పరిధిలో ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో పట్టణ శివారులోని గూడూరు సమీపంలో సీఎం సభ స్థలాన్ని ఏర్పాటు చేస్తున్నారు. సభాస్థలికి



సమీపంలో హెలిప్యాడ్ ఏర్పాటు ను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ బందోబస్తు వ్యవహారం, సభాస్థలం వద్ద అనుసరించాల్సిన విధానాలను, ట్రాఫిక్ మళ్లింపు, పార్కింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై పోలీసులకు, అధికారులకు సూచనలు అందజేశారు. సీఎం పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఆయన వెంట మిర్యాలగూడ డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు, మిర్యాలగూడ సబ్ డివిజన్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# బుద్ధుని శాంతిమార్గంలో ప్రపంచ 3వ దమ్మ పాదయాత్ర

## మార్చి1న సాగర్ బుద్ధవనం చేరుకోనున్న దమ్మ పాదయాత్ర

**నాగార్జునసాగర్,ఫిబ్రవరి,2 ప్రజా జ్యోతి**

గౌతమ బుద్ధుని శాంతి బోధనలను తెలుపుతూ థాయిలాండ్ భారతీయ బౌద్ధ భిక్షులచే 3వ బుద్ధ దమ్మయాత్ర సిద్ధార్థ బుద్ధవిహార,కలబురిగి,కర్ణాటక నుండి పిబ్రవరి 2 న ప్రారంభమైన దమ్మ పాద యాత్ర మార్చి 1వ తేదీన నాగార్జునసాగర్ బుద్ధవనమును చేరుకోనుందని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు,ఆయన తెలిపిన వివరాల ప్రకారం దమ్మ యాత్ర ఫిబ్రవరి 2వ తేదీ నుండి బయలుదేరి కర్ణాటకలోని ఉప్లాన్,కురి కోట,మారగుట్టి,లాల్ దారి,కప్పార్గం,మన్నె కెళ్ళి,మీదుగా 9 వ తేదీన తెలంగాణ రాష్ట్రంలోని మడిగి కి చేరుకొని అక్కడి నుండి బుచ్చి నెల్లి,ఎక్కెలి,లింగంపల్లి,సదాశివపేట్, సంగారెడ్డి,ఇస్నాపూర్ ,బిహెచ్ఇఎల్,కూకట్ పల్లి,అక్కడి నుండి హుస్సేన్ సాగర్ బుద్ధవిగ్రహం మీదుగా ఫిబ్రవరి 18 తేదీన మహాబోధి బుద్ధ విహార,మహీంద్రా హిల్స్,సికింద్రాబాద్ చేరుకొని అక్కడ 19 వ తేదీ రోజంతా గడుపుతారు మరుసటి రోజు 20 న అక్కడి నుంచి బయలుదేరి ఉప్పల్, తుర్కయాంజాల్, ఇబ్రహీంపట్నం, యాచారం, మాల్,చింతపల్లి,కొండమల్లేపల్లి, అంగడిపేట,పెద్దవూర చేరుకొని మీదుగా మార్చి 1వ తేదీన అక్కడ నుండి బయలుదేరి బుద్ధ వనం చేరుకుంటారు. మార్చి 2వ తేదీన నాగార్జునసాగర్ లో లాంచీలో నాగార్జునకొండ మ్యూజియాన్ని సందర్శిస్తారు.మార్చి 3వ తేదీన బుద్ధవనం సందర్శించి అక్కడ బుద్ధునిశాంతిమార్గంలో ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు సుమారు 30 రోజుల పాటు కొనసాగే దమ్మ పాద యాత్ర 1వ తేదీ పిబ్రవరి సాయంత్రం ప్రారంభవేడుకలు జరిగాయని,వారి ఆధ్వర్యంలో ఈ దమ్మ పాదయాత్ర యాత్ర కొనసాగుతుందని తెలిపారు.తెలంగాణ



రాష్ట్రంలో కొనసాగే ఈ దమ్మ పాదయాత్రలో తాను పాల్గొంటానని, తెలంగాణ ప్రభుత్వం తమ పూర్తి సహకారాన్ని అందజేస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారని బుద్ధ వనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘా ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రా సొంగషాక్ కోవిడో,థాయిలాండ్, కర్ణాటకలోని సిద్ధార్థ విహార ట్రస్ట్ చైర్మన్ సిహెచ్ రాహుల్ ఖర్గే,తెలంగాణ రాష్ట్ర కార్మిక,ఉపాధి మరియు మైన్స్ మంత్రి జి వివేక్ వెంకటస్వామి,ఎం సీడ్స్ వ్యవస్థాపకులు సిరి లక్ ఫత్ర ప్రసిట్,త్రీ రత్న భూమి సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ నట్టాకిట్,గగన్ మాలిక్ ఫౌండేషన్ అధ్యక్షులు గగన్ మాలిక్,ఆశ్రయ్ ఫౌండేషన్ అధ్యక్షులు సిద్ధార్ద్ హేట్టింబిరె లు పాల్గొన్నారు



# ఒక సీసీ కెమెరా 100 పోలీసులతో సమానం:

## హాలియ సిఐ సతీష్ రెడ్డి, ఎస్ఐ సురేష్



**నిడమానూరు, ఫిబ్రవరి 02(ప్రజాజ్యోతి):**

ఒక సీసీ కెమెరా 100 పోలీసులతో సమానమని హాలియా సీఐ సతీష్ రెడ్డి , నిడమానూరు ఎస్సై సురేష్ అన్నారు. సోమవారం నిడమనూరు మండలం బంకాపురం గ్రామంలో అమ్మనాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి



గ్రామాల్లో చైతన్యవంతమై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే క్లిష్టమైన కేసులను సైతం చేదించడానికి తోడపడుతుందన్నారు. మా పోలీస్ సూచన మేరకు గ్రామంలో రూ1లక్షా25వేలతో అన్ని వైపులా కెమెరాలు ఏర్పాటు చేసిన అమ్మానాన్న ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కెమెరాలను స్టేషన్ కు అనుసంధానం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఉన్నం చిన్న వెంకటేశ్వర్లు, ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణ, కార్యదర్శి గుండం రాజు వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ బుషి రవి, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, పాంపాటి యాదగిరి, నాని, ఆకారపు నరేష్, వార్డు సభ్యులు బండారు రామయ్య , బూడిద శంకర్, ఉన్నశీ సైదయ్య, అప్పారావు, చిన్న సైదయ్య, సత్యనారాయణ , లింగయ్య, నాగయ్య,మధు బొంగరాల శీను, రాంబాబు, కుమార్, కోటి, సత్తిబాబు, హనుమంతు, తదితరులు, పాల్గొన్నారు.

# ఇంటింటికి విస్తృత ప్రచారం

## కాంగ్రెస్ పార్టీ ఏడవ వార్డు కౌన్సిల్ అభ్యర్థి బీజాని బాలమని భాస్కర్

**ఆలేరు ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఏడవ వార్డులో సిల్క్ నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీజాన బలమని భాస్కర్ సోమవారం ఇంటింటికి విస్తృతస్థాయి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు అభివృద్ధి జరగాలంటే చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, పట్టణ అధ్యక్షుడు ఏ జస్, ముదిగొండ శ్రీకాంత్, వల్లపు ఉప్పలయ్య, పోరెల సతీష్, ఎండి సలీం, చిక్క శ్రావణ్, అజయ్ ,మహేష్, నరేందర్,సాయిరాం, సాయి తేజ, తదితరులు పాల్గొన్నారు



# 13 డివిజన్లో కొనసాగుతున్న గుమ్ముల జానకి మోహన్ రెడ్డి ప్రచారం





**నల్గొండ జనవరి 2 (ప్రజా జ్యోతి)**

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ విద్యుత్ నగర్ ,ఎన్టీఆర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి గుమ్ముల జానకి మోహన్ రెడ్డి గడప గడపకి ప్రచారంలో భాగంగా సోమవారం కాలనీలలో ప్రతి ఒక్కరిని కలిసి ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకి వివరిస్తూ కాలనీ మొత్తం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చేలా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆశీస్సులతో 13వ డివిజన్ని మోడల్ డివిజన్ గా అభివృద్ధి చేస్తానని విద్యుత్ నగర్ లో ఉన్న అండర్ డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ ప్రచారం కార్యక్రమంలో 13 వ డివిజన్ విధ్యుత్ నగర్ ఎన్టీఆర్ నగర్ కాలనీ నాయకులు కంచరకుంట్ల వెంకటరెడ్డి, మర్రిగూడ గ్రామ శాఖ అధ్యక్షుడు గురజ వెంకన్న గౌడ్, జిల్లా అంజిరెడ్డి, శివారెడ్డి, మొయినుద్దీన, కార్తీక్, కత్తుల రాంబాబు, కత్తుల యాదయ్య,ఆలంపల్లి గోవర్ధనగిరి, గోగిరెడ్డి యాదగిరి రెడ్డి, గుత్తా శ్రీనివాస్ రెడ్డి, నిమ్మన గోటి రమేష్, చెరుపల్లి మురళి, హరిధర్ ,రమేష్ గౌడ్, పాలాడి సంపత్, బి రెడ్డి నర్సిరెడ్డి, వేణు, కత్తుల సతీష్, సందీప్, ఊట్కూరు కృష్ణారెడ్డి, దేవి రెడ్డి, నాగిరెడ్డి, కొప్పుల ఎంక రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఓటరు స్లిప్పులు జిరాక్స్ తీసి పంపిణీ చేయడం నేరం

## - సహాయ ఎన్నికల అధికారి శ్రీనివాస్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 02,( ప్రజాజ్యోతి ): ఓటర్ స్లిప్పులు జిరాక్స్ కాఫీలు తీసి పంపిణీ చేయడం నేరమని సహాయ ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ తెలిపారు. రెండవ సాధారణ ఎన్నికలు -2026 కు సంబంధించి సోమవారంమిర్యాలగూడ మున్సిపాలిటీ సమావేశం మందిరంలో ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీకి సంబంధించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బి ఎల్ ఓ ల ద్వారా ప్రతి ఇంటికి,ఓటర్ కు ఓటర్ స్లిప్పు లను పంపిణీ చేస్తున్నామన్నారు. ఓటర్ స్లిప్పు లను రాజకీయ నాయకులు కూడా మొత్తంగా పంపిణీ చేస్తున్నారని అది నేరంగా పరిగణింప పడుతుందని తెలియజేసినారు. ఓటర్ స్లిప్పులను జిరాక్స్ కాపీల కింద తీసి పంపిణీ చేయడం కూడా నేరమే అన్నారు.కావాలనుకుంటే టిఎస్సి ద్వారా ఫోటో లేని ఓటర్స్ స్లిప్పు లను డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలియజేశారు. ఎన్నికలకు సంబందించి డి ఆర్ సి సెంటర్ పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా





కౌంటింగ్ కేంద్రాన్ని అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ అవంతిపురం యందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కు మూడు రోజుల ముందే ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి కావాలని కమిషనర్ బి ఎల్ ఓ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ బాలు, కోటయ్య పలు రాజకీయ పార్టీల నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి డబ్బికార్ మల్లేష్, ఇలియాస్, ప్రవీణ్ కుమార్,మెప్మా నోడల్ ఆఫీసర్ బక్కయ్య,మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో శివ స్వాములకు అన్నప్రసాదం ఏర్పాటు

**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి)**

ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివదీక్ష తీసుకున్న శివ స్వాములకు సోమవారం రోజున ఆత్మకూర్ అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో శివ స్వాములకు అన్న ప్రసాదం (బిక్ష) ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు రమేష్ పాండు వెంకన్న అంజయ్య నవీన్ హరిబాబు నరేష్ శేఖర్ పలువురు శివ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టండి...ఎర్ర కృష్ణ జాంభవ్

దేవరకొండ,ఫిబ్రవరి 2(ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా, పట్టణాల్లో సుస్థిరమైన అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల కొనసాగాలంటే దేవరకొండ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు అత్యధిక మెజారిటీతో ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖ న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్ గారు పట్టణ ప్రజలను కోరారు. తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పట్టణాలకు కూడా విస్తరించాలని, దానికి మున్సిపల్ సంస్థల్లో కాంగ్రెస్ బలమైన ప్రాతినిధ్యం అవసరమని వివరించారు. ముఖ్యంగా దేవరకొండ పట్టణంలో రోడ్లు, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ గారి ఆధ్వర్యంలో ఇప్పటికే దేవరకొండ నియోజకవర్గంలో, పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, రోడ్ల నిర్మాణం, పరిశుభ్రత కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు వంటివి ఎమ్మెల్యే గారి నిరంతర ప్రయత్నాల ఫలితంగా జరుగుతున్నాయని, ఈ కృషిని మరింత బలోపేతం చేయడానికి మున్సిపల్ కౌన్సిల్‌లో కాంగ్రెస్ ఆధిపత్యం అవసరమని వివరించారు.పట్టణ ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని, అభివృద్ధి పథంలో ఉన్న దేవరకొండను మరింత ఆధునిక, సుస్థిరమైన నగరంగా మార్చేందుకు కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పట్టణ ప్రజలను కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, వృద్ధాప్య భద్రత వంటి పథకాలు పట్టణ ప్రజలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, వీటిని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి మున్సిపల్ కౌన్సిల్ లో కాంగ్రెస్ పార్టీకి బలం చేకూర్చాలని ఆయన తెలిపారు.దేవరకొండ పట్టణ ప్రజలు తమ సమస్యలను గుర్తించి, అభివృద్ధి దిశగా అడుగులు వేసే కాంగ్రెస్ అభ్యర్థులకు అండగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



# కోదాడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

### 35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయ ఢంకా మోగించాలి

### 31 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయ ప్రారంభోత్సవం లో ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ టౌన్,ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి):

కోదాడ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరాలనీ కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. సోమ వారం కోదాడ మున్సిపల్ పరిధిలోని 31వ వార్డు లో మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్నేని వెంకట్ రత్నం బాబు, స్థానిక వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కుసుమ వెంకట్ రత్నం బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంను ఆమే ప్రారంభించి మాట్లాడారు. జరగబోయే సాధారణ ఎన్నికలలో 35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయ ఢంకా మోగించాలన్నారు. కార్యకర్తలు పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. స్థానిక 31వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు ను రికార్డు మెజార్టీ తో గెలిపించాలన్నారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కు కృషి చేసే వారందరికీ తప్పక గుర్తిస్తాం అన్నారు. మంత్రి ఉత్తమ్ గాని, నేను కానీ పార్టీ గెలుపు కోసం కృషి చేసే ప్రతి నాయకుడిని, కార్యకర్త కు అన్యాయం చేయం అన్నారు.
పరస్పర సహాకారం సమన్వయం తో పని చేయాలనీ సూచించారు.
మంత్రి ఉత్తమ్ సహాకారం తో కోదాడ ను అభివృద్ధి లో అగ్ర స్థానంలో నిలుపుతా అన్నారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయల నిధులు తెచ్చా అన్నారు. కోదాడ మున్సిపాలిటీ 35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మంత్రి ఉత్తమ్ కు కానుకగా ఇవ్వాలన్నారు. ప్రత్యర్థులు ప్రలోభాలకు గానీ మోస పూరిత, అసత్య ప్రచారాలు తిప్పి కొట్టాలన్నారు. 31వ వార్డు లో పరిపాలన అనుభవం, కష్ట పడే మనస్తత్వం ఉన్న ఎర్నేని వెంకట్ రత్నం బాబు సతీమణి కుసుమ బాబు ను గెలిపించాలన్నారు. బరిలో ఉన్న అభ్యర్థులు వార్డు లోని నాయకుల ను కార్యకర్తల్ని సమన్వయం చేసుకొని ప్రతి ఓటర్ కలిసి ఓటు అభ్యర్థించాలన్నారు. ప్రతి ఓటు విలువైనదే అన్నారు. ఎన్నికల పోటీలో నిర్లక్ష్యం వహించ వద్దన్నారు. ఎన్నికల ప్రచారం లో ప్రతిఒక్కరు దూసుక వెళ్లాలన్నారు. మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అభ్యర్థి కుసుమ బాబు, పట్టణ నాయకులు, స్థానిక వార్డు నాయకులు, కార్య కర్తలు ప్రముకులు ఉన్నారు.





# "తెర" సాంస్కృతిక కళామండలిఆధ్వర్యంలో ఓరుగంటికి అభినందన



కోదాడ టౌన్, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి):

ఇటీవల కోదాడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వోరుగంటి వెంకట బ్రహ్మం ను "తెర" ఘనంగా సన్మానించింది. బ్రహ్మం తెర సాంస్కృతిక కళామండలి కి గౌరవ సలహాదారులుగా గత 25 సంవత్సరాలుగా సేవలందిస్తూ... కవులను, కళాకారులను, రంగస్థల కళలను ప్రోత్సహిస్తూ... ముందుకు తీసుకెళ్ళుతున్న ఓరుగంటి వెంకట బ్రహ్మం ఇప్పుడు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నిక కావడాన్ని కళామండలి హర్షాన్ని వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా "తెర" సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... రైస్ మిల్లర్స్ అధ్యక్షునిగా రైతులకు,మిల్లు శ్రామికులకు, వ్యాపారులకు అందరికీ కూడా సంతోషాన్ని, లాభాలను చేకూర్చే విధంగా వారి ప్రస్థానం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. రంగస్థల కళలను ప్రోత్సహించడంలో వారు ఎప్పుడూ ముందుండాలని, పల్లె పదాలు, జానపద కళలను, హాస్యాన్ని, సందేశాన్ని ఇచ్చే రూపకాలకు ఎప్పుడూ వారు తోడుగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో "తెర" సాంస్కృతిక కళామండలి సభ్యులు షేక్ మీరా, షేక్ పీర్ సాహెబ్, పెద్దినేని రామారావు, కోలా శ్రీనివాసరావు, దర్శకులు తిరూప్, రచయిత సిరికొండ నరసింహారాజు, సంపెట వెంకట్, కందిబండ ఉపేందర్ రావ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# దేవాలయ భూముల హద్దుల అధికారిక సర్వే చెయ్యండి

సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య

కోదాడ టౌన్,ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి):

శివాలయం, శ్రీ వర వర రంగనాయక స్వామివారి దేవాలయ భూముల హద్దుల అధికారిక సర్వే చెయ్యాలని గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామంలో గల శివాలయము శ్రీ వరవర రంగనాయక దేవాలయ భూములను సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయుట కొరకు ఆర్డిఓ సూర్యనారాయణకు సోమవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మన ఊరు -- మన వారసత్వం (మేరా గాన్ మేరీ దారోహర్) పథకం కింద గ్రామంలో దేవాలయ భూములను సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని అన్నారు. కేంద్ర సాంస్కృతిక శాఖ జాతీయ పథకం మన ఊరు -- మన వారసత్వం ఆధారంగా, గ్రామ సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించడానికి గ్రామ సభ తీర్మానం చేసింది. ఈ పథకం గ్రామాల సాంస్కృతిక మ్యాపింగ్, హెరిటేజ్ సైట్లు, ఆలయాలు, సంప్రదాయాలు డాక్యుమెంట్ చేయడంపై దృష్టి సారిస్తుంది.దీని కింద గణపవరం గ్రామంలోని శివాలయం, శ్రీ వర వర రంగనాయక స్వామివారి దేవాలయ భూముల హద్దులను అధికారిక సర్వే ద్వారా నిర్ణయించి, రికార్డుల్లో నమోదు చేయాలని కోరారు. రెవెన్యూ డ సర్వే శాఖ అధికారులు త్వరగా సర్వే నిర్వహించి, తగిన ఉత్తర్వులు జారీ చేయాలని మనవి. ఇది గ్రామ వారసత్వ పరిరక్షణకు, భవిష్యత్ తరాలకు అందజేయడానికి కీలకమైనదని అన్నారు.



# 50 కిలోల బియ్యం అందజేత



**ఆలేరు ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి సోమవారం పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధారాణి శ్రీపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ గాజుల దశరథ, మాజీ వైస్ ఎంపీపీ లావణ్య వెంకటేష్, శంకరయ్య, దీప ,బిక్షపతి ,అరుణ ,మస్తాన్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు తెలిసిన బిడ్డగా చెబుతున్న ఒక్కసారి అవకాశం ఇవ్వండి

**31వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి**

**ఎం ఏ,బి ఎడ్ ఫర్వీన్ ఉన్నిసా ఇస్తియాక్ అహ్మద్**

భువనగిరి జనవరి 2 ప్రజా జ్యోతి భువనగిరి మున్సిపల్ పరిధిలోని,31 వార్డు నుండి ఇండిపెండెంట్ కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న ఫర్వీన్ ఉన్నిసా ఇస్తియాక్ అహ్మద్ కు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని గడప గడప కు తిరుగుతూ ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డ్ ఓటర్లు నీళ్ల,సమస్య ఉందని ఉన్న నీళ్ళు వృధాగా పోతున్నాయని తెలిపిన వెంటనే తనకు ఫోన్ చేసిన వెంటనే గేటు వాల్ నల్ల బిగించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా వార్డులో ప్రచారం నిర్వహిస్తూ ప్రధానంగా నీటి సమస్య ఉందని ఓటర్ల ద్వారా స్థానిక 31 వ వార్డు ప్రజల ద్వారా తెలుసుకొని నన్ను గెలిపించిన వెంటనేబోర్లు వేయించి ఇంటింటికి నల్ల కలెక్షన్లు ఇప్పిస్తానని అన్నారు. అదేవిధంగా వార్డులో కుక్కల బెడద కోతుల బెడద లేకుండా నీవారిస్తానని తెలిపారు. వార్డులో సీసీ రోడ్ల



నిర్మాణం మురికి కాల్వాలని నిర్మాణం కమ్యూనిటీ హాల్ నిర్మాణం విద్య ఉద్యోగ ఉపాధి హామీలు అవకాశం కల్పిస్తానని అన్నారు.ప్రత్యేకంగా మహిళ లకు ఇంటివద్దె ఉపాధి పొందుటకు వీలయ్యే విధంగా కుటీర పరిశ్రమ ఏర్పాటు చేయించి ఇస్తానని అన్నారు.అలాగే ఎస్సి ఎస్టీ బీసి మైనారిటీ ల ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందిస్తానని అన్నారు. యువత కు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయిస్తానని తెలిపారు.అలాగే వృద్దులకు పార్క్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.అలాగే ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తానని వార్డు లో ఎటువంటి సమస్య ఉన్న వెంటనే పరిష్కారం చేస్తానని ఒక్కసారి అవకాశం ఇచ్చి నన్ను గెలిపించాలని కోరారు..

# ఘనంగా కామ్రేడ్ పిచ్చిరెడ్డి శత జయంతి ఉత్సవాలు.



**నాగారం ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి.**

నాగారం మండల కేంద్రానికి చెందిన కామ్రేడ్ గుంటకండ్ల పిచ్చిరెడ్డి శత జయంతి ఉత్సవాలను సోమవారం సామాజిక ఆలోచన వేదిక ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సామాజిక ఆలోచన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు దొంగరి వెంకట్రామ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమంలో నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప పోరాట యోధుడు అని కొనియాడారు. పేద ప్రజల కార్మికులు కర్షకులు సమస్యలపై పోరాటం చేసి విజయాలు సాధించిన యోధుడు అని అన్నారు. 1962 నుండి 1982 వరకు ఉమ్మడి సూర్యాపేట తాలూకా సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శిగా సేవలందించారని అన్నారు. నాగారంలో సిండికేట్ బ్యాంక్ ఎస్సీ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ మంజూరు చేయించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు సామాజిక ఆలోచన వేదిక కార్యదర్శి నీలో శ్రీనివాస్ అంగన్వాడి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందూరి కరుణ దేగల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నిందితురాలు సుజాతకు రిమాండ్

**నాంపల్లి,ఫిబ్రవరి,02(ప్రజా జ్యోతి):**





మండలంలోని కేతపల్లి గ్రామంలో గత నెల 31న జరిగిన మహిళ దారుణ హత్య కేసు వివరాలను సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ దూది రాజు వెల్లడించారు. అక్రమ సంబంధం కారణంగా మీసాల సుజాత, నగేష్ భార్య మమతపై పెట్రోల్ పోసి నిప్పంటించడంతో మమత అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె ఒడిలో ఉన్న చిన్నారి అద్విక్ నందన్ తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. పోలీసుల విచారణలో, నగేష్‌ను పూర్తిగా తనవాడిగా చేసుకోవాలనే ఉద్దేశంతోనే సుజాత ఈ ఘాతుకానికి పాల్పడినట్లు నిర్ధారణ అయిందన్నారు. ఘటన అనంతరం నిందితురాలు సుజాత పోలీస్ స్టేషన్‌కు వచ్చి లొంగిపోయిందని, సోమవారం ఆమెను జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరుస్తామని సీఐ తెలిపారు.ఈ సమావేశంలో ఎస్సై కె.లింగారెడ్డి, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జనరల్ స్థానాల్లో బీసీలకు అవకాశం ఇవ్వాలి



**ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 02,( ప్రజాజ్యోతి ):**

ఎవరి జనాభా ఎంత ఉందో వారికి అంతా వాటా దక్కాలనే కాంగ్రెస్ నినాదాన్ని తూ చా తప్పక పాటిస్తూ మిర్యాలగూడమున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో నామినేషన్ వేసిన బీసీ లందరికీ బీఫాంలు ఇవ్వాలని కోరుతూ సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్అర్ ) ని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూచట్టపరంగా రిజర్వేషన్లు బీసీలకు కల్పించకపోతే పార్టీ పరంగా కచ్చితంగా కల్పిస్తామని పదేపదే కాంగ్రెస్ వారు గతంలో చెప్పారు కనుక ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీసీల జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించాలన్నారు. పార్టీ గుర్తులతో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే 56 శాతం బీఫాంలు బీసీ లకు ఇవ్వాలనిలింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల కంటే మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు ఎక్కువ శాతం సీట్లు కేటాయించామని,పార్టీ పరంగా బీసీలకు రాజకీయ అవకాశాలు పెంచడానికి అన్ని విధాలుగా ప్రయత్నిస్తా మని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# 12 కు 12 కాంగ్రెస్ గెలుస్తుంది

**ఆలేరు ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి)**

ఆలేరు మున్సిపాలిటీలోని 12 వార్డులలో కాంగ్రెస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆలేరు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎండి బాబా.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 2 సంవత్సరాలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,సన్నబియ్యం,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు,గృహ జ్యోతి లాంటి అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని తెలిపారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా మహిళా శక్తి పథకం ద్వారా వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు మంజూరు చేసిందని చెప్పారు.గోదావరి జలాల ద్వారా ఆలేరు నియోజకవర్గానికి నీళ్ళు తీసుకువచ్చి చెరువులను నింపి ఆలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ బీర్ల ఐలయ్యకు మాత్రమే దక్కిందని అన్నారు.



# విద్యతోనే భవిష్యత్తు... లక్ష్యంతోనే విజయం

విద్యార్థులకు మార్గనిర్దేశం చేసిన న్యాయవాది ఎంఏ రహీం

గ్రామీణ విద్యార్థులే ఐఏఎస్, ఐపీఎస్‌లుగా ఎదుగుతున్నారు

గుండాల, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి):

గుండాల మండలంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ఉన్నత విద్యపై అవగాహన కల్పించే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ హైకోర్టు న్యాయవాది ఎంఏ రహీం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు విలువైన సూచనలు







అందించారు. విద్యార్థులు చదువుకునే సమయంలో తమకు తగిన విధంగా టైమ్ టేబుల్ రూపొందించుకొని క్రమశిక్షణతో చదవాలని సూచించారు. ఉన్నత చదువులు చదివిన వారే మంచి ఉద్యోగాలు సాధించగలరని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న విద్యార్థులే ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత హోదాల్లో కొనసాగుతున్నారని గుర్తు చేశారు. "నీ చదువు నీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది... అది పూర్తిగా నీపై ఆధారపడి ఉంటుంది" అని విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాములు, వైస్ ప్రిన్సిపల్ రమేష్, ఉపాధ్యాయులు రాజేష్,రమేష్ ,శ్రీమాన్, రాజు,మహేష్,పీఈటీ మహేష్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రతి ఓటరుకు ఫోటో ఓటర్ స్లిప్ అందజేయాలి



హాలియా,ఫిబ్రవరి2(ప్రజా జ్యోతి)

హాలియా మున్సిపాలిటీ 12 వార్డుల పరిధిలో ఉన్న అర్హులైన ప్రతి ఓటరుకు ఓటర్ స్లిప్ అందజేయాలని బూత్ లెవెల్ అధికారులకు హాలియా మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి సోమవారం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆదేశానుసారం హాలియా మున్సిపాలిటీలో ఓటర్ స్లిప్పుల పంపిణీకి సంబంధించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ లెవెల్ అధికారుల ద్వారా పారదర్శకంగా నిష్పక్షపాతంగా ప్రతి ఇంటికి అర్హులైన ఓటర్ కు స్లిప్ పంపిణీ చేస్తామని చెప్పారు. పోలింగ్ కు మూడు రోజుల ముందే ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి కావాలని బిఎల్ఓ లను ఆదేశించారు. కార్యక్రమంలో వెంపటి శ్రీనివాస్,వడ్డే సతీష్ రెడ్డి, వెంకట్ నారాయణ రెడ్డి,సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆలేరు ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1990 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. పదవ తరగతి వరకు ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ వృత్తులు,హోదాల్లో స్థిరపడ్డారు. వీరంతా ఈ కార్యక్రమానికి హాజరై తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులనుసన్మానించుకున్నారు. అప్పట్లో తమకు గురువులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. చదువుకునే రోజుల్లో అలనాటి జ్ఞాపకాలు, అనుభూతులను ఒకరికొకరు పంచుకొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడంతో పాటు ప్రస్తుత విద్యార్థుల క్రీడా అవసరాల కోసం రూ.10,000 నగదును మండల విద్యాధికారి రఘురాం రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమానికి పూర్వ ఉపాధ్యాయులు కొంతం అంజిరెడ్డి, పైళ్ల



కృష్ణారెడ్డి, బండ్రు రాజమల్లయ్య, అనంతుల బుచ్చిరెడ్డి, భాస్కరరావు, మధురవాణి హాజరయ్యారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మోదుగుగుంట గ్రామ సర్పంచ్ సోలిపురం ఎల్లారెడ్డి, తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర కార్యదర్శి పైళ్ళ విఠల్ రెడ్డి, కొమురవెల్లి మల్లన్న టెంపుల్ డైరెక్టర్ గొరిగె రవి, మాజీ సర్పంచ్ శోభ, మాజీ ఉపసర్పంచ్ మెట్టు కొండల్ రెడ్డి, విద్యాశాఖ జూనియర్ అసిస్టెంట్ శంకర్, ప్రముఖ వ్యాపారి రావుల శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఎస్ శ్రీనివాస్, రేగు శ్రీశైలం, ఐలయ్య, మైసయ్య, పరమేశ్వరి, సునీత,నవనీత తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా నారాయణరెడ్డి

నాంపల్లి,ఫిబ్రవరి,02(ప్రజాజ్యోతి):

సర్పంచుల ఫోరం నాంపల్లి మండల అధ్యక్షుడిగా నెవిళ్లగూడెం గ్రామ సర్పంచ్ ఏరెడ్డ నారాయణరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. సోమవారం నాంపల్లిలో ఆయన మాట్లాడుతూ గ్రామ సమస్యలపై శ్రమిస్తూ, గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని, అందుకు ప్రజలు సహకరించాలని తెలిపారు. సర్పంచుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి బింగి లత గెలుపు కృషి చేయాలి

మాజీ జెడ్పిటిసి బోట్ల పరమేశ్వర్

ఆలేరు ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఏడవ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బింగి లతా గెలుపునకు కృషి చేయాలని మాజీ జెడ్పిటిసి బోట్ల పరమేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి ప్రచార నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ మల్లేష్, మాజీ ఎంపీటీసీ రవి, నర్సింలు, మహేంద్ర నాయక్ బాబు కిషోర్ నాయక్ మహిళాలు తదితరులు పాల్గొన్నారు



# చెయ్యి గుర్తుకు ఓటేసి ఆశీర్వదించండి

– 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కొండమడుగు ఎల్లస్వామి

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 1 (ప్రజాజ్యోతి):

మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొండమడుగు ఎల్లస్వామి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను కలుసుకుంటూ, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే వార్డు అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చెయ్యి గుర్తుపై ఓటు వేసి, తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బందారు ప్రకాష్ రెడ్డి, సీనియర్ నాయకులు ఇట్టమోని నరేందర్, వార్డు అధ్యక్షుడు ఇట్టమోని మహేష్, బందారు



శేఖర్ రెడ్డి, బందారు రాజు రెడ్డి, వినోద్ రెడ్డి, ఇట్టమోని పాండు, కుక్కలి జగన్, కొండమడుగు గిరి, కొండమడుగు ఇస్తరి, చంద్రయ్య, పోతగళ్ల తరుణ్, కొండమడుగు బాలకృష్ణ, బద్దం రాజు, కొండమడుగు శేఖర్, పోతగళ్ల మల్లయ్య, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొని, పెద్ద సంఖ్యలో ఓటర్లను కలిశారు.

# వైభవంగా వేణుగోపాల స్వామి రథోత్సవం

నాంపల్లి,ఫిబ్రవరి, 02 (ప్రజా జ్యోతి):పట్టణ కేంద్రంలోని శ్రీ రాధా రుక్మిణి వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం బంతిపూలతో ముస్తాబు చేసిన స్వామి వారి రథోత్సవం అంగరంగ



వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు, చిన్న పెద్ద తేడా లేకుండా పాల్గొని స్వామివారు శ్రీ రాధా రుక్మిణి వేణుగోపాల స్వామి కొలువుతీరిన రథాన్ని పోటీపడి తాడుతో లాగారు. రథోత్సవం తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో ప్రాంతం కిటికిటలాడింది. అంతకుముందు స్థానిక సర్పంచ్ నక్క చంద్రశేఖర్ దంపతులు, పున్న కోటయ్య దంపతులు పూజారుల వేద మంత్రోచ్చారణలతో యజ్ఞ కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు కట్న కానుకలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. నాంపల్లి ఎస్సై లింగారెడ్డి సమక్షంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాలకవర్గం వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాలు, గ్రామ పెద్దలు , మహిళలు, ఆలయ కమిటీ నిర్వాహకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విబిజీ రామ్ జీ పథకాన్ని రద్దుచేసి, 2005 ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

**అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్**

మునగాల ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):–

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వి. బి.జీ రామ్ జీ పథకాన్ని రద్దుచేసి, 2005 ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్, జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య లు కోరారు. మండల పరిధిలో కొక్కిరేణి గ్రామంలో జరిగిన అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ 2005 సంవత్సరంలో పార్లమెంటులో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి 2006 ఫిబ్రవరి 2 నుండి దేశంలో అమలు జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో బీజేపీ కేంద్రం ప్రభుత్వం వికాసిత్ భారత్ జి రామ్ జి పథకాన్ని అమల్లోకి తెచ్చింది. మహత్మ గాంధీ పేరు తొలగించి జీ రామ్ జీ పేరుని చేర్చడం కేవలం పేరు మార్పు మాత్రమే కాదు ఉపాధి హామీ చట్టంలోని ముఖ్యమైన విషయాలన్నిటిని మార్చి రద్దు చేసింది. గ్రామీణ అభివృద్ధి ఉపాధి కల్పన ప్రధానంగా రాష్ట్రాల పరిధిలోని చట్టాల ద్వారా రాష్ట్రాల హక్కులపై దాడి చేస్తుంది. జీ రామ్ జీ చట్టం నోబుల్ గ్రహీత జోసెఫ్ ఇ స్టిగ్లిట్జ్ ప్రో దామ్ స్ పేకెట్టి తదితర అంతర్జాతీయ ఆర్థిక వేతలు డిసెంబర్ 19న మోడీకి లేఖ రాస్తూ ఉపాధి హామీ చట్టం రద్దు చారిత్రక తప్పిదామని రద్దును ఉపసంహరించుకోని ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలని కోరుతూ తీర్మానం చేసింది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీ రామ్ జీ పథకాన్ని




కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి ఉపాది హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరారు. విబిజీ రామ్ జీ పథకాన్ని రద్దుచేసి గతంలోని ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, కార్పొరేట్ల దోపిడీ ఆధిపత్యాలకు గేట్లు తెరిచే రైతు వ్యతిరేక విత్తన చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్ )జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షులు పారేల్లి నాగయ్య, సభ్యులు లక్ష్మీ నర్సయ్య, సైదా, బాలయ్య, బ్రహ్మం పాల్గొన్నారు.

# మోత్కూర్ మున్సిపాలిటీ ఎన్నికల అభ్యర్థులకు కాంగ్రెస్ బీ--ఫారమ్‌లు

**ఎమ్మెల్యే మందుల సామేల్**

**కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ఐక్యంగా కృషి చేయాలి**

**మోత్కూర్ ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు బీ--ఫారమ్‌లను స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ గారి సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. మోత్కూర్ పట్టణ



అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోందని తెలిపారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి, మోత్కూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని ఆయన పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అభ్యర్థులు, పట్టణ అధ్యక్షులు, మండల నాయకులు, సీనియర్ కార్యకర్తలు, యువజన విభాగ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోత్కూరులో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో సమావేశం

**మున్సిపాలిటీ ఎన్నికల అభ్యర్థులకు బీ--ఫారమ్‌లు అందజేత**

**బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు కలిసికట్టుగా కృషి చేయాలి**

**తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్‌కుమార్**

**మోత్కూర్ ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో సమావేశాన్ని నిర్వహించి, మోత్కూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు బీ--ఫారమ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎన్నికల్లో ఘన విజయం సాధించేందుకు అందరూ ఐక్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా. గాదరి కిశోర్‌కుమార్.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మోత్కూర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి బలమైన ప్రజా మద్దతు ఉందని, పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి బీఆర్ఎస్ జెండాను మున్సిపాలిటీపై ఎగురవేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని అన్నారు. పార్టీ అభ్యర్థుల విజయం కోసం నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేసి ప్రజలను చైతన్యపరచాలని సూచించారు.పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు, గత పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి



తీసుకెళ్లాలని, బీఆర్ఎస్ పార్టీనే మోత్కూర్ పట్టణ అభివృద్ధికి సరైన ప్రత్యామ్నాయమని వివరించాలని ఆయన అన్నారు. ఎన్నికల్లో విజయం సాధించే దిశగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మున్సిపాలిటీ అభ్యర్థులు, సీనియర్ కార్యకర్తలు, యువ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు

## – 20 వార్డులకు జాబితా విడుదల

**చౌటుప్పల్, ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):**

మున్సిపల్ ఎన్నికల లో భాగంగాచౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితాను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోమవారం అధికారికంగా ప్రకటించారు. మున్సిపల్ ఎన్నికల్లో అన్ని సామాజిక వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించే లక్ష్యంతో అభ్యర్థులను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. 1వ వార్డు కోసనం రాకేష్ రెడ్డి, 2వ వార్డు సుర్వి మంజుల నర్సింహా గౌడ్, 3వ వార్డు పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, 4వ వార్డు ఇప్ప వెంకటేష్, 5వ వార్డు కొండూరి ధర్మేందర్, 6వ వార్డు రావుల వసంత స్వామి, 7వ వార్డు కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, 8వ వార్డు బద్రి గాలయ్యను కాంగ్రెస్ పార్టీ బరిలో నిలిపింది.అలాగే 9వ వార్డు మొగుదాల పావని, 10వ వార్డు దేప రమ్య రాజు, 11వ వార్డు గోశిక వినయ్ కుమార్, 12వ నుంచి పాక చిరంజీవి, 13వ నుంచి బత్తుల వాణి విప్లవ్, 14వ నుంచి ఊడుగు జ్యోతి రమేష్, 15వ వార్డు అంతటి విజయలక్ష్మి బాలరాజు, 16వ వార్డు వెన్ రెడ్డి సంధ్య, 17వ వార్డు పస్తం మల్లమ్మ గంగరాములు, 18వ వార్డు గుగులోతు అరుణ శంకర్ నాయక్, 19వ వార్డు పిల్లలమర్రి మధుసూదన్, 20వ వార్డు మహమ్మద్ హాన్నును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా అభ్యర్థులుగా ప్రకటించారు.



# నందికొండ 7వ వార్డు అభ్యర్థులు ప్రజలతో అవగాహన సదస్సు

**సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే క్రిమినల్ కేసులు**

**యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపు**

**ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు**

**నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య**

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి**



నందికొండ మున్సిపాలిటీ లో ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు స్థానిక నాగార్జునసాగర్ పట్టణ పోలీసు ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు,సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో పోటీ చేస్తున్న అభ్యర్థులు మరియు స్థానిక ప్రజలతో పోలీసు శాఖ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య హాజరైన ఎన్నికల నియమావళి సామాజిక బాధ్యతలపై దిశానిర్దేశం చేశారు,ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికలు పారదర్శకంగా సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు ఎన్నికల నియామావళిని ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,అలాగే ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల్లో పాల్గొనాలని అభ్యర్థులకు సూచించారు,ప్రస్తుత ఎన్నికల వేళ సోషల్ మీడియా వేదికలపై పోలీసులు గట్టి నిఘా ఉంచినట్లు ఎస్ఐ తెలిపారుఇతరులను కించపరిచేలా లేదా వర్గాల మధ్య గొడవలు పెట్టే అసత్య ప్రచారాలు చేస్తే తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం అని హెచ్చరించారు,అభ్యర్థులు వారి అనుచరులు సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలి తప్పుడు వార్తలను షేర్ చేయకూడదని స్పష్టం చేశారు,అలాగే యువత మాదకద్రవ్యాల బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు మాదకద్రవ్యాల రవాణా లేదా వినియోగంపై సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి,అన్నారు,ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,ఏడవ వార్డు అభ్యర్థులు మైలపల్లి జానకి వెంకటేశ్వర్లు,కోడా విజయ్,రాజు తాతారావు,స్థానిక మత్స్యకారుల నాయకులు,పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధి కొరకు ముందుంటా

**ఒకటవ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మౌనిక హరీష్**




**ఆలేరు ఫిబ్రవరి 2 ( ప్రజా జ్యోతి)**

ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా ఒకటో వార్డు అభివృద్ధి కొరకు ముందుంటున్నని బిఆర్ఎస్ పార్టీ ఒకటో వార్డు అభ్యర్థి మౌనిక హరీష్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి ఆలేరులో ఉందన్నారు. అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నీళ్లపల్లి కవిత, సరబు సంతోష్, బాలరాజు, మహిళలు యువకుల పాల్గొన్నారు.

# బుద్ధవనం సందర్శించిన మనాలి బౌద్ధ బిక్షువులు

**నాగార్జునసాగర్,ఫిబ్రవరి,2 ప్రజా జ్యోతి**





నాగార్జునసాగర్ లోని బుద్ధవనం ని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని మనాలి ప్రాంతానికి చెందిన బౌద్ధ భిక్షువుల బృందం సోమవారం సందర్శించారు.బుద్ధవనం సందర్శనలో భాగంగా బుద్ధ పాదాలు, బుద్ధ చరితవనం,ధ్యానవనం,స్తూప వనాలను సందర్శించారు.మహా స్తూపం సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించారు.ఈ బృందం మహా స్థూపం లోని ధ్యాన మందిరంలో ప్రార్థనలు చేసిన అనంతరం కొద్దిసేపు ధ్యానం చేశారు.బుద్ధ వనం ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర వీరికి బుద్ధవనం విశేషాలను తెలియజేసి బుద్ధవనం కండువాలతో సత్కరించి బుద్ధవనం బ్రోచర్లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాయాన బౌద్ధానికి నిలయమైన,ఆచార్య నాగార్జునుడు నడయాడిన నాగార్జునకొండ ప్రాంతాన్ని పలుమార్లు సందర్శించినట్లుగా తెలిపారు. బుద్ధవనం నిర్మాణం అద్భుతంగా ఉందని వాక్యానించారు.

# చేనేతకు కేంద్ర బడ్జెట్లో మొండిచెయ్యి చూపిన - మోడీ సర్కార్

**గుండు వెంకటనర్సు**

**చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి**

**మోత్కూరు ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026 - 2027 బడ్జెట్లో చేనేత రంగానికి మొండి చెయ్యే చూపిందని, బడ్జెట్ సరిచేసి చేనేత పరిశ్రమ పరిరక్షణకు వెయ్యి కోట్లు కేటాయించాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూర్ లో ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం చేనేత మరియు జౌళి శాఖలకు కలిపి, రూ 5272 లు కోట్లు బడ్జెట్లో కేటాయించినప్పటికీ, అధిక నిధులను (టెక్స్ టైల్స్) జౌళి రంగానికి మళ్లించి చేనేత రంగానికి కేవలం 200 కోట్లు కేటాంచడం విచారకరమని, అవి ఉద్యోగుల జీతబత్యాలకే సరిపోవని అన్నారు. నేసిన బట్టలకు మార్కెట్ సౌకర్యం లేక, జిఎస్టి పన్నుల భారంతో అమ్మకాలు లేక ఇబ్బందులు పడుతున్న చేనేత కార్మికులను ఆదుకోవలసిన ప్రభుత్వం, చేనేత రంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వ పదేండ్ల పాలనలో చేనేత రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి, హౌజ్ కం వర్క్ షెడ్, ఐసీఐసీఐ లోంబార్డ్, హెల్త్ ఇన్సరెన్స్, లాంటి అనేక సంక్షేమ పథకాలను రద్దు చేయడమే కాక, చేనేత సంక్షేమ బోర్డును కూడ ఎత్తివేసిందని అన్నారు. చేనేత నుండి జౌళి శాఖను (టెక్స్ టైల్స్) రంగాన్ని వేరుచేసి, బడ్జెట్ ను సవరించి చేనేత పరిశ్రమ పరిరక్షణకు వెయ్యి కోట్లు కేటాయించి చేనేత రంగాన్ని కార్మికులను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఏడవ వార్డు అభ్యర్థి చింతకింది కీర్తి**

**ఆలేరు ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి)**

మున్సిపల్ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధి చేసి చూపిస్తానని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థి చింతకింది కీర్తి అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో ఇంటింటి ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రజిత, సుజాత ,విమల, లావణ్య ,ఉష తదితరులు పాల్గొన్నారు.



# 5 వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తా: కొయ్యడ శేఖర్ గౌడ్

**చౌటుప్పల్, ఫిబ్రవరి 2 ( ప్రజా జ్యోతి )**

వార్డు లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ, వార్డు అభివృద్ధి నిరంతరం కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 5వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి కొయ్యడ శేఖర్ గౌడ్ అన్నారు.సోమవారం 5వ వార్డు పరిధిలో గడపగడపకు తిరుగుతూ ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ నిరంతరం కృషి చేస్తానన్నారు.కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నా



# బాల కార్మికులకు విముక్తి కల్పించిన నల్లగొండ పోలీసులు

**ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ద్వారా నల్లగొండ జిల్లాలో రికార్డ్ స్థాయి**

**ఒక్క జనవరి నెలలో 92 కేసులలో 118 మంది బాల కార్మికుల రెస్క్యూ**

**కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగింత**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్**

**నల్లగొండ ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి )**

పలకా బలపం పట్టి బడిబాట పట్టాల్సిన బాలలను వెట్టిచాకిరీతోనే బంధీ అయిపోతున్న పసిబాల్యాన్ని తమ చేతులతో ఒడిసి పట్టుకుని వారిని విముక్తుల్ని చేసింది నల్లగొండ జిల్లా పోలీసు. ఒక్కరు కాదు.. ఇద్దరు కాదు.. ఏంకంగా 118 మంది పసిపిల్లల భవితవ్యం అంధకారంలో మునిగిపోకుండా కాపాడిందని జిల్లా ఎస్పీ మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర హోంశాఖ ఆదేశాల ప్రకారం రాష్ట్ర పోలీస్ శాఖ నేతృత్వంలో ప్రతీ ఆరు నెలలకొసారి ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ పేరుతో బాలకార్మికులు, వీధిబాలలను, ఇటుకబట్టీ లో నిర్బంధ కార్మికులుగా ఉన్నవారిని, ముష్టి మాఫియా చేతుల్లో బందీలుగా ఉన్నవారిని, ఇండస్ట్రియల్ కంపెనీల్లో పని చేసే వారిని కాపాడేందుకు ఈ కార్యక్రమాలను చేపడుతున్న సంగతి అందరికీ తెలిసిందే. నల్లగొండ జిల్లా పరిధిలోని మూడు సబ్ డివిజన్లలో జిల్లా ఎస్పీ నేతృత్వంలో అడిషనల్ ఎస్పీ రమేష్, పోలీస్ శాఖ ఏ.హెచ్.టి.యు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంటు అధికారుల సమన్వయంతో టీమ్ లుగా ఏర్పడి ఒక్క జనవరి నెలలోనే 92 కేసుల్లో 118 మంది పిల్లలను రెస్క్యూ చేయడం వీరిలో 105 మంది బాలలు 13 మంది బాలికలు వీరంతా ఎక్కువగా ఇతర రాష్ట్రాలు బీహార్, చత్తీస్గడ్, ఒరిస్సా, యూపీ మరియు ఆంధ్రప్రదేశ్ కి చెందిన వారు కావడం గమనార్హం. బాల కార్మికులకు చేత పనులు చేయించుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక



వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని అన్నారు. బాల కార్మికులకు చేత పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వీధి బాలలను, బాల కార్మికులను చూసినప్పుడు, డయల్- 100 లేదా 1098 లేదా స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. ఈ ఆపరేషన్ స్మైల్ లో భాగంగా నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా బాలకార్మికులు రెస్క్యూ చేసి కాపాడిన ఏ. హెచ్.టి.యు సిబ్బంది,సంబంధిత అధికారులను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డ్ ప్రకటించారు.

# బిఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయాలి - కమిషనర్ శ్రీనివాస్

**మిర్యాలగూడ,ఫిబ్రవరి 02,( ప్రజాజ్యోతి ):**

బూత్ లెవల్ అధికారులు ( బిఎల్ఓ )లు ఓటర్ స్లిప్పులు జాగ్రత్తగా పంపిణి చేయాలని మునిసిపల్ కమీషనర్, సహాయ ఎన్నికల అధికారి జి. శ్రీనివాస్ కోరారు. రెండవ మునిసిపల్ సాధారణ ఎన్నికలు - 2026 కు సంబంధించి సోమవారం మిర్యాలగూడమున్సిపాలిటీ సమావేశం మందిరం లో (బిఎల్ఓల సమావేశంలో కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా ఇంటింటికి తిరిగి ఓటర్స్ స్లిప్పులనుపంచాలన్నారు. అవి కూడ ఆఫీస్ అవర్స్ లో సాయంత్రం ఐదు గంటల వరకే పంచాలన్నారు. ఈనెల 7 వరకు మొత్తం ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయాలన్నారు. ఫీల్డ్ మీదికి పోయినప్పుడు మెప్మా ఆర్పిల, వార్డ్ ఆఫీసర్ సహాయము తీసుకోవాలన్నారు. అదేవిధంగా బల్కుగా ఏ రాజకీయ నాయకునికి గాని, ఎవరికి గాని ఓటర్ స్లిప్పులనుపంచవద్దన్నారు. వార్డులో ఎవరైనా చనిపోయినట్లు ఉంటే డాటాను తీసుకొచ్చి మునిసిపల్ వార్డు ఆఫీసర్లకుఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా బిఎల్ఓలతో సమగ్ర



కుటుంబ సర్వే చెయించారని డబ్బులు ఇవ్వలేదని, స్లిప్పుల పంపిణి కైనా డబ్బులు ఇవ్వాలని అంగన్వాడీ టీచర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొందు పార్వతి కోరగా చెల్లిస్తామని కమీషనర్ పేర్కొన్నారు.ఈసమావేశంలో మాస్టర్ ట్రైనర్స్ బాలు, జి.కోటయ్య మెప్మా టిఎంసి నోడల్ ఆఫీసర్ బక్కయ్య సి ఓ లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు ,సతీష్ ఝాన్సీ ,జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ పదవి విరమణ సన్మానం

అడ్డగూడూర్ అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)
అడ్డగూడూరు మండలంలక్ష్మీదేవికాల్వ
ఉద్యోగ సహకార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వివిధ రకాల రంగాలలో సర్వీస్ పూర్తి చేసి పదవి విరమణ చేసిన వారికి ఉద్యోగ సహకార సంఘం ఆధ్వర్యంలో కానుగుల రాము ఆగ్రో కెమికల్ కంపెనీ, బండి భిక్షం టీచర్, పొన్నాల ఉదయ్ కుమార్ ఆర్మీ పొన్నాల రమేష్ ఆర్మీ దామెర్ల వీరయ్య ఆర్మీ, బొమ్మగాని భద్రయ్య ఆర్మీ లను సర్వీస్ పూర్తి చేసిన సందర్భంగా వారికి ఉద్యోగ సహకారసంఘంఆధ్వర్యంలోఘనంగాసన్మానంచేయటంజరిగిందిఈకార్యక్రమంలోలక్ష్మీదేవికాల్వ ఉద్యోగ సహకార సంఘం అధ్యక్షులు కంచుగట్ల క్రిష్ణయ్య , ప్రధాన కార్యదర్శి దామెర్ల వీరయ్య, ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ వల్లంబట్ల రమాదేవి , ఉపసర్పంచ్ కంబాల వీరయ్య , ఉద్యోగ సహకార సంఘం గౌరవ అధ్యక్షుడు ఎస్ కె అబ్బాస్ అలీ, సభ్యులు పొన్నాల సత్తయ్య, కందుకూరు అంజయ్య, పొన్నాల నర్సయ్య, కంచుగట్ల వెంకన్న,



పనుమటి అంజయ్య , కంచుగట్ల శ్రీశైలం ,బండి వినయ్, కేసరపు ఆంజనేయులు, దామెర్ల వెంకన్న ,పొన్నాల శేఖర్, బండి నాగరాజు ,రవి అశోక్ ,మమత,గ్రామస్తులు నక్క అబ్బయ్య, బొమ్మగాని లక్ష్మయ్య, అక్కెనపెల్లి నర్సయ్య, వల్లంభట్ల రవిందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం

**మునగాల, ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):**

మునగాల మండల కేంద్రంలో సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఆర్విఆర్ టు ఎండ్ పెయిన్ సెంటర్కు చెందిన డాక్టర్ బెల్లంకొండ భరత్ గారి నేతృత్వంలో ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ వైద్య శిబిరం మంగళవారం మునగాల మండల కేంద్రంలోని వాసవి భవనంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందని తెలిపారు. ఎముకలు, కీళ్ల నొప్పులు మరియు సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మునగాల గ్రామ ప్రజలకు సూచించారు.

# కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులతో కౌన్సిలర్ గా గెలవాలి

**బిఆర్ఎస్ పార్టీ ఆరో వార్డు అభ్యర్థి రాయపురం శ్రీనివాస్**



**ఆలేరు ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి)**

మీ గ్రామ వాసిని కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ఆరో వార్డు కౌన్సిలర్ గా గెలవాలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాయపురం శ్రీనివాస్ అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని బహదూర్పేట లో గడపగడప ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులు తీసుకొని కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నర్సింలు, పట్టణ సెక్రటరీ జనరల్ కుండే సంపత్, మహేష్ ,సిద్ధులు, ఎల్లప్ప, బాలరాజు తదితరులు పాల్గొన్నా

# ప్రజా ఆశీస్సులతో కౌన్సిలర్ బరిలో లావుడియా ఉష. రమేష్

**వార్డులో మంచి పేరు సంపాదించుకున్న ఉషా కుటుంబం**

**గత 16 ఏండ్లుగా స్థానికంగా నివాసం**

**ప్రజలు ఉషా వైపే మొగ్గు**

కోదాడ టౌన్ ఫిబ్రవరి 02 ( ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలో 2 వ వా వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా లావుడియా ఉష రమేష్ బరిలో నిలవనున్నారు. స్థానిక వార్డు ప్రజల ఆశీస్సులతో వారి ఆకాంక్ష మేరకు ఆమె పోటీకి సిద్ధమయ్యారు. ఇప్పటికే నామినేషన్ వేసిన ఉష తన ప్రచారానికి నేటి నుండి ప్రారంభించనున్నారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. ప్రధాన పార్టీ నుండి బీఫామ్ వచ్చిన రాకున్నా స్వతంత్ర అభ్యర్థి గానైనా పోటీలో ఉంటున్నానన్నారు. స్థానికంగా ఉష రమేష్ భర్త జర్నలిస్టు కావడంతో వార్డులో మంచి పేరు ఉంది. అందరితో కలిసే కుటుంబం కావడంతో ప్రజలందరూ కూడా వారికి మద్దతు తెలిపేందుకు



సిద్ధమయ్యారు. ఉషా బరిలో ఉండడంతో ఈ వార్డులో పోరు ఆసక్తికరంగా మారింది.

# 5వ వార్డులో జ్యోతి కందుల చంద్రశేఖర్ జోరు

**గడపగడపకూ జ్యోతమ్మ:**

**ఓటర్లతో మమేకమవుతున్న అభ్యర్థి సతీమణి.**

**క్షేత్రస్థాయిలో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న జ్యోతి.**

**కార్యకర్తల్లో నిండిన నూతనోత్సాహం.**

**కోదాడ టౌన్,ఫిబ్రవరి 02 ( ప్రజా జ్యోతి):**

సాధారణంగా ఎన్నికల్లో పురుష అభ్యర్థులు ఓటర్లను కలిసినప్పటికీ, మహిళా అభ్యర్థుల సతీమణులు రంగంలోకి దిగడం వల్ల కుటుంబ ఓట్లను ఆకర్షించడం సులభమవుతుంది. కోదాడ మున్సిపాలిటీ 5వ వార్డులో జ్యోతి ప్రతి ఇంటికీ వెళ్లడం వల్ల మహిళా ఓటర్లతో బలమైన అనుబంధం ఏర్పడుతోంది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కందుల చంద్రశేఖర్ తరపున ఆయన సతీమణి కందుల జ్యోతి సోమవారం వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ గులాబీ జెండా ఎజెండాను ప్రజలకు వివరిస్తూ ఓటర్ల మద్దతు కోరారు.

### జ్యోతి మహిళా ఓటర్లతో ప్రత్యేకంగా ముచ్చటిస్తూ

గతంలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను (ఉదాహరణకు మౌలిక సదుపాయాలు, రోడ్లు) గుర్తు చేస్తూ, కందుల చంద్రశేఖర్ గెలిస్తేనే ఈ అభివృద్ధి కొనసాగుతుందని ఆమె వివరిస్తున్నారు. ఇది తటస్థ ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం బలంగా కనబడుతుంది.గత ఐదు సంవత్సరాలు సేసిన అభివృద్ధి పథకాలతో పాటు, సంక్షేమ పథకాలను, వివరించడంతో మహిళల నుంచి భారీ స్పందన లభిస్తోంది.5వ వార్డు అభివృద్ధి చెందాలంటే కందుల చంద్రశేఖర్ భారీ మెజారిటీతో గెలిపించాలని, వార్డు సమస్యల పరిష్కారానికి తాము నిరంతరం అందుబాటులో ఉంటామని హామీ ఇస్తు ముందుకు



సాగుతున్నారు.కందుల చంద్రశేఖర్ ఉన్న సామాజిక సేవా గుర్తింపు, దానికి జ్యోతి ప్రచారం తోడవడంతో ప్రత్యర్థులకు గట్టి పోటీ ఎదురవుతోంది.ప్రచారంలో భాగంగా స్థానిక సమస్యలను నేరుగా ప్రజల వద్దకు వెళ్లి అడిగి తెలుసుకుంటూ ముఖ్యంగా కార్యకర్తలకు జోష్ నింపుతున్నారు. ప్రచారంలో జ్యోతి కేవలం రాజకీయాలనే కాకుండా, స్థానిక సమస్యలను తమ కుటుంబ సమస్యలుగా భావిస్తామని హామీ ఇస్తున్నారు. ఈ "సొంత మనిషి" అనే భావన ఓటర్లలో పాజిటివ్ వైబ్రేషన్స్ కలిగిస్తోంది. వార్డులో ప్రజల నుంచి వస్తున్న విశేష ఆదరణ చూస్తుంటే బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 7లోగాఇరిగేషన్ వాటర్ బాడీస్ గణన పూర్తి చేయాలి

**సెవెంత్ మేజర్ ఇరిగేషన్ వాటర్ బాడీస్ కు సంబంధించిన గణన పనులు పెండింగ్ లేకుండా పూర్తి చెయ్యాలి**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**





**నల్లగొండ జనవరి 2(ప్రజా జ్యోతి ప్రతినిది)**

జిల్లాలో ఫిబ్రవరి 7లోగా అన్ని ఇరిగేషన్ వాటర్ బాడీస్ గణన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో 7వ చిన్న నీటిపారుదల గణన, 2వ జలవనరుల గణన పై సమీక్ష సమావేశం నిర్వహించారు.నల్లగొండ జిల్లాలో జరుగుతున్న 7వ చిన్న నీటిపారుదల గణన, 2వ జలవనరుల గణనతో పాటు సెవెంత్ మేజర్ ఇరిగేషన్ వాటర్ బాడీస్ కు సంబంధించిన గణన పనులు ఎక్కడా పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికా లకు చెప్పారు. ప్రత్యేకంగా మైనర్ ఇరిగేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌లు, అలాగే మేజర్ ఇరిగేష న్ కింద ఉన్న నీటి వనరులు, బోర్లు, బావులకు సంబంధిం చిన వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఖచ్చితంగా నమోదు చేయాలని అన్నారు.గణన ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం లేదా ఆలస్యం జరగకుండా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని, ప్రతి వాటర్ బాడీ వివరాలు పూర్తిగా నమోదు చేసి ఫిబ్రవరి 7 లోగా గణనను తప్పనిసరిగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ గణన ద్వారా జిల్లాలోని నీటి వనరుల వాస్తవ స్థితిగతులు వెలుగులోకి వస్తాయని, భవిష్యత్తులో సాగునీటి ప్రణాళికలు, నీటి సంరక్షణ చర్యలు చేపట్టేందుకు ఇది బలమైన ఆధారంగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. సంబంధిత అధికారులు, గణన సిబ్బంది బాధ్యతాయు తంగా వ్యవహరించి గణన కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి. ఇరిగేషన్, వ్యవసాయ, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు, తహసిల్దార్ ఏఈఓస్ జిపిఓస్ ఫీల్డ్ అసి స్టెంట్ పంచాయతీరాజ్ సెక్రెటరీ టెక్నికల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా : పస్తం మల్లమ్మ



చౌటుప్పల్,ఫిబ్రవరి 2 ( ప్రజా జ్యోతి ) చెయ్యి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 17 వ వార్డు అభ్యర్థి పస్తం మల్లమ్మ - గంగారాములు ఓటర్లను కోరారు. సోమవారం 17వ వార్డు పరిధిలో గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దగొని రమేష్ గౌడ్, ముత్యాల గణేష్, 17 వార్డు అధ్యక్షుడు యూసఫ్, పస్తం రాంబాబు, నరసింహ,పస్తం అనూష,పస్తం భూమిక తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు స్లిప్పుల పంపిణీలో పారదర్శకత ఉండాలి

**పోలింగ్ కేంద్రాలపై ఓటర్లకు అవగాహన కల్పించాలి**

**నందికొండ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి**

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి**



నందికొండ పట్టణంలో రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు ఓటరు స్లిప్పుల పంపిణీ ప్రక్రియను అత్యంత వేగంగా,పారదర్శకంగా పూర్తి చేయాలని అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి మరియు నందికొండ మున్సిపల్ కమిషనర్ అధికారులను ఆదేశించారు,సోమవారం నందికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో బీఎల్ఓలు వార్డు అధికారులు,మాస్టర్ ట్రైనర్లతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు,ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఓటరుకు వారి ఓటర్ స్లిప్పు అందేలా చూడటం బీఎల్ఓల ప్రత్యేక బాధ్యత అని అన్నారు,ఓటరు స్లిప్పులను నేరుగా ఓటర్ల ఇళ్లకు వెళ్లి సంబంధిత వ్యక్తులకు మాత్రమే అందజేయాలని ఆదేశించారు,అలాగే ఓటర్లకు పోలింగ్ కేంద్రాల వివరాలపై అవగాహన కల్పించాలి నిర్ణీత గడువులోగా వంద శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని అధికారికంగా ఆదేశాలు జారీ చేశారు,ఈ శిక్షణా కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారులు,మాస్టర్ ట్రైనర్లు,బీఎల్ఓలు పాల్గొన్నారు,ఓటరు స్లిప్పుల పంపిణీలో ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందులను మాస్టర్ ట్రైనర్లు ఈ సందర్భంగా వివరించారు,ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్యపరచాలని కమిషనర్ కోరారు.



# మర్మాత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపవేత

**అడ్డగూడూరు ఫిబ్రవరి 02( ప్రజా జ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం పరిధిలోని అజీంపేట సబ్ స్టేషన్ లో 03/02/2026 మంగళవారం రోజున రెండు ఫీడర్లకు డి రేపాక మరియు అజీంపేట ఫీడర్ల గ్రామాలకు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుంది అని అడ్డగూడూర్ విద్యుత్ ఏఈ భూక్యా ఉమా తెలిపారు ఈ సందర్బంగా ఏఈ మాట్లాడుతూ వేసవి కాలంలో సబ్ స్టేషన్ లో విద్యుత్ కు అంతరాయం కలగకుండా నాణ్యమైన విద్యుత్ అందిచడానికి ఇప్పుడు ఉన్న 5 ఏం వి ఏ పవర్ ట్రాన్సపార్మర్ స్థానం లో అదనపు 8 ఏం వి ఏ ట్రాన్సపార్మర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుంది అలాగే చిన్న చిన్న మార్మతులు కూడా చేయడం జరుగుతుంది కాబట్టి రెండు ఫీడర్ల గ్రామాల రైతులు, విద్యుత్ వినియోగదారులు మాకు సహకరించగలరు అని మనవి చేస్తున్నాము.

# మత్తుకు బానిస కావొద్దు...

**సంస్థాన్ నారాయణపురం,**

ఫిబ్రవరి 02, (ప్రజాజ్యోతి) : యువత మత్తుకు మద్యానికి బానిసలు కావద్దని సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కోరారు. సర్వేజన సుఖినోభవంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో విద్యార్థులు యువకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు యువకులు దూరంగా ఉండాలని, మాంసాహారానికి అలవాటు పడద్దని శాఖాహారవి తీసుకోవాలని, ధూమపానానికి దూరంగా ఉండాలని కోరారు. యోగా ధ్యానం వంటి మంచి ఆరోగ్య లక్షణాలను అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ సోమా శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు దేశిడి నరేందర్ రెడ్డి ప్రభావతి, కొండేటి నరసింహ, చెన్నగోని విజయలక్ష్మి, పతంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షుడు పాలకొర్ల పండుగౌడ్, విద్యాసాగర్ ఆదర్శ పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కరాచారి, వార్డు సభ్యులు బల్గూరి శివ, వనజ, రమ్య మారగోని శంకర్




గౌడ్, యోగ శిక్షకులు చిలువేరు సైదులు, సాత్విక్, గద్దం యాదయ్య, పాపయ్య, కళాశాల విద్యార్థులు, ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి: ఏఓ ముని కృష్ణ

నిడమానూరు, ఫిబ్రవరి 02 ( ప్రజాజ్యోతి):ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని నిడమనూరు ఏఓ మునికృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు 44 శాతం మంది రైతులే 'ఫార్మర్ రిజిస్ట్రేషన్' చేసుకున్నారని ఏవో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా అందాలంటే ఈ నమోదు తప్పనిసరని పేర్కొన్నారు. ఇంకా పేరు నమోదు చేసుకోని రైతులు వెంటనే మీ-సేవ కేంద్రాలు లేదా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రతి రైతు ఈ



అవకాశాన్ని వినియోగించుకొని రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు.

# పుర పోరుకు ముందే కాంగ్రెస్‌కు షాక్

**హాలియా,ఫిబ్రవరి2(ప్రజా జ్యోతి)**

మున్సిపల్ ఎన్నికలకు ముందే అధికార కాంగ్రెస్ పార్టీకి పట్టణంలోని నాలుగవ వార్డుకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు



సోమవారం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో బీఆర్ఎస్



పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కార్యకర్తలకు ఆయన పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం రైతుబంధు రైతు బీమా మిషన్ భగీరథ ద్వారా వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తోందని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడుకూరాకుల వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,చాపల సైదులు,పొదిల శ్రీనివాస్,సర్పంచ్ బైరం కృష్ణ, కడమంచి లింగయ్య,కొండపల్లి సైజులు,సారయ్య,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిట్ పిలిస్తే విచారణకు వెళతా

**విచారణ సుదీర్ఘంగా కొనసాగడంపై విమర్శలు**

**త్వరగా పూర్తిచేసి దోషులను శిక్షించాలని డిమాండ్**

**జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**హైదరాబాద్,**

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై జాగృతి అధ్యక్షురా లు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ట్యాపింగ్ వ్యవహారంలో విచా రణను తొందరగా ముగించి దోషులకు శిక్ష పడేలా చేయాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సిట్ విచారిస్తున్న విషయం తెలిసిందే. ఈ కేసులో అధికారులకు సహకరించేందుకు తాను సిద్ధమని చెప్పారు. అధికారులు పిలిస్తే తాను విచారణకు హాజరవుతానని కవిత తెలిపారు. ఈ మేరకు ఈ రోజు ఉదయం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ మొదలై రెండు సంవత్సరాలు గడించిందని గుర్తుచేశారు. విచారణ సుదీర్ఘంగా కొనసాగడంపై విమర్శలు గుప్పించారు. విచారణ ఇంకెప్పుడు ముగుస్తుందని, దోషులను ఎప్పుడు శిక్షిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సిట్ విచారణలో ఏం జరిగిందనే వివరాలను కేసీఆర్ బయటపెడతారని భావిస్తున్నట్లు ఆమె చెప్పారు. కేసు విచారణనే తప్పుబడుతున్నట్లు కేటీఆర్ మాట్లాడటం సరికాదని కవిత అభిప్రాయపడ్డారు. చట్టాలను గౌరవించాల్సిన బాధ్యత, అధికారులకు సహకరించా ల్సిన విధి ప్రతీ పౌరుడిపైనా ఉందని వ్యాఖ్యానించారు. గుంట నక్కలతో కలిసి డ్రామాలాడుతోందంటూ కాంగ్రెస్ పార్టీపై ఆమె మండిపడ్డారు. తన ఫోన్ ను, తన భర్త ఫోన్ ను ట్యాప్ చేశారనే అనుమానిస్తున్నట్లు చెప్పిన కవిత.. సిట్ విచారణకు అధికారులు పిలిస్తే వెళతానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# కోర్టు తేల్చకముందే అక్రమమని ఎలా అంటారు:

**హైదరాబాద**

ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు చేస్తున్న సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) చీఫ్ వీసీ సజ్జనార్ తీరుపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. న్యాయస్థానం తుది తీర్పు ఇవ్వకముందే ఫోన్ ట్యాపింగ్‌ను "అక్రమం" అని అధికారికంగా ఎలా ప్రకటిస్తారని ఆయన ప్రశ్నించారు. సిట్ చీఫ్ హోదాలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం చట్టబద్ధంగా నిలవదని, ఇది తీవ్ర ఆందోళన కలిగించే విషయమని అన్నారు. ఈ అంశంపై హరీశ్ రావు మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో, ఒక ఆరోపణ నేరమని తేల్చాల్సింది న్యాయస్థానం మాత్రమేనని స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం, నిందితుడు నిరపరాధి అనే భావన ప్రాథమిక సూత్రమని, దీనిని విస్మరించరాదని అన్నారు. దర్యాప్తు చేయడం మాత్రమే పోలీసుల విధి అని, విచారణ దశలోనే ఒక చర్యను చట్టవిరుద్ధమని ప్రకటించడానికి వారేమీ న్యాయమూర్తులు కాదని హరీశ్ రావు అభిప్రాయ పడ్డారు. ఒక ఫోన్ సంభాషణను రహస్యంగా వినడం చట్టబద్ధమా, కాదా అనేది ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ సెక్షన్ 5(2), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని నిబంధనలకు లోబడి ఉంటుందని వివరించారు. అలాగే, పీయూసీఎల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా జరిగిందా లేదా అన్నది న్యాయ సమీక్ష ద్వారానే తేలుతుందని, పోలీసుల అధికారిక సందేశాల ద్వారా కాదని అన్నారు."